క్లుప్తంగా

అంతర్గత రోడ్లు నిర్మించండి..

సుజాతనగర్: స్టేషన్ బేతంపూడి గ్రామ పంచాయతీ నానాృతండాలో అంతర్గత రోడ్లు నిర్మించాలని కోరుతూ ఆ గ్రామస్తులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. 60 ఏళ్లుగా గ్రామంలో సరైన రోడ్డు వసతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బురదలో నడవలేక ఇబ్బందులు పడుతున్నామని, పంట ఉత్పత్తుల రాకపోకలకు కష్టంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, వాంకడోత్ శ్రీకాంత్, ధరావత్ నవీన్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ కరువు

కొత్తగూడెంఅర్బన్/సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులకు రక్షణ కరువైందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యర్రా కామేష్ ఆరోపించారు. పారిశుద్ధ్య కార్మికురాలు బత్తుల ఓదెమ్మ తాగునీరు అనుకొని దోమల మందు తాగి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెను కామేష్ పరామర్శించి మాట్లాడారు. వివిధ ఘటనల్లో కార్మికుల ప్రాణాలపైకి వస్తున్నా అధికారుల పనితీరులో మార్పు రావడం లేదని విమర్శించారు. నాయకులు గంధం మల్లికార్జునరావు, వంగా రవిశంకర్, మురళి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఓదెమ్మను సీపీఎం నాయకులు లిక్కి బాలరాజు, డి.వీరన్న పరామర్శించారు.

విధుల్లో చేరిన ఎస్‌ఐ


సుమన్

పాల్వంచ: పాల్వంచ పట్టణ ఎస్‌ఐగా కె.సుమన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సీసీఎస్‌లో పనిచేస్తున్న సుమన్ బదిలీపై ఇక్కడి వచ్చారు. 2014 ఎస్‌ఐ బ్యాచ్‌కి చెందిన ఆయన ఇప్పటి వరకు బూర్గంపాడు, చుంచుపల్లి, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట, నేలకొండపల్లి, పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్లతో పాటు సీసీఎస్‌లో పనిచేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల సమాచారం తెలిసినా వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును మర్యాద పూర్వకంగా కలిశారు.

13న చలో హైదరాబాద్

జూలూరుపాడు: ఈనెల 13న ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వస్తున్న ఎస్సీ వర్గీకరణ విజయ సారధి మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా మాదిగలు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ – ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు తగరం నరసింహారావు పిలుపునిచ్చారు. శనివారం జూలూరుపాడులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం కష్టాలు, ఆటుపోట్లు, అవమానాలు, ఎన్నో పోరాటాల ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందన్నారు. చెంగల గురునాథం, దిబ్బెందుల సాయికుమార్, నేలాల నరసింహారావు, ఇసన్నపల్లి కల్యాణ్, గార్లపాటి స్టాలిన్, కాకటి వెంకటి, దిబ్బెందుల కిరణ్, దంసలపూడి సుధాకర్, చింటు పాల్గొన్నారు.

మేరులను బీసీ 'ఏ'లోకి మార్చాలి

పాల్వంచ: మేరు కులస్తులను బీసీ 'డి'నుంచి 'ఏ'లోకి మార్పు చేయాలని మేరు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవికుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక అయ్యప్పనగర్‌లో మాడిశెట్టి రాజమనోహర్ నివాసంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. రవికుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ ఉప్పల్‌లోని ఎకరం స్థలంలో మేరు భవనం ఏర్పాటు చేయాలని, మేరుబంధు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల యూనిఫాం కుట్టుపని మేరు కులస్తులకు కేటాయించాలన్నారు. అర్హులైన పేదలకు కుల వృత్తికి కుట్టు మిషన్లు పంపిణీ చేయాలని, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు మంజూరు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో అడపా నవీన్, రావెల్లి అజయ్‌కుమార్, కీర్తి సత్యనారాయణ, రాపర్తి సత్యనారాయణ, చల్లా చంద్రమౌళి, మాడిశెట్టి రాజమనోహర్, సతీశ్, రేఖల ప్రభాకర్, గట్ల సతీష్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి


పాల్వంచ : టెన్నిస్ కోర్టును ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి, పక్కన ఎమ్మెల్యే సాంబశివరావు

పాల్వంచ: మారుమూల ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు, యువత ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని క్రీడల్లో రాణించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాల్వంచలోని శ్రీనివాస కాలనీ వద్ద మున్సిపల్ డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ రూ.50లక్షలతో తీర్చిదిద్దిన సింథటిక్ టెన్నిస్ కోర్టులను కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి మంత్రి ప్రారంభించి, మొక్కలు నాటారు. పొంగులేటి మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. ఇందుకోసం క్రీడాప్రాంగణాలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి...

కొత్తగూడెంరూరల్: ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి జరుగుతోందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలం అశోక్‌నగర్, ప్రగతినగర్‌లో ముర్రేడు వాగును కలుపుతూ రూ.1.50 కోట్ల పీఆర్ నిధులతో చేపట్టే డ్రెయినేజీ పనులకు ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ.. పట్టణాలు, పల్లెల్లో డ్రెయినేజీల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు, డీవైఎస్‌ఓ పరంధామరెడ్డి, మున్సిపల్ కమిషనర్ డాకూనాయక్, ప్రజాప్రతినిధులు, క్రీడా అసోసియేషన్ల బాధ్యులు, నాయకులు డాక్టర్ జి.యుగంధర్‌రెడ్డి, మహిధర్, హుస్సేన్, మొగిలి, ఇమామ్, కల్యాణ్, కొత్వాల శ్రీనివాసరావు, కంచర్ల చంద్రశేఖర్, ఎడవల్లి కృష్ణ, ఎస్.కే.సాబీర్‌పాషా, సైదులు, నరేష్, ప్రేమ్‌కుమార్, శాంతి, శ్రీనివాస్, జర్పుల మురళి, పి.సత్యనారాయణచారి, నర్సింహ, పిల్లలమర్రి మురళి, సాదిక్, సత్యం, రంగనాథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..


కొత్తగూడెంరూరల్: పార్టీలో చేరిన వారితో మంత్రి పొంగులేటి

చుంచుపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యాన బీఆర్‌ఎస్ నాయకుడు కనుకుంట్ల శ్రీనివాస్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకుడు ఆళ్ల మురళి సమక్షాన వీరు పార్టీలో చేరగా మంత్రి కండువా కప్పి ఆహ్వానించారు. మున్సిపల్ కౌన్సిలర్ మోర రూప, కోఆప్షన్ మెంబర్ కనుకుంట్ల పార్వతితో పాటు గాయత్రి, బొల్లోజు మోహన్‌చారి, మున్నా, ఈశ్వర్, సంధ్య, మల్లేశ్వరి, గుడివాడ రాము, ఆదిలక్ష్మి, చింటే, కనుకుంట్ల కిరణ్ పాల్గొన్నారు.

పదవి లేకున్నా ప్రజాసేవ చేయాలి

సుజాతనగర్: ప్రజా ప్రతినిధిగా బాధ్యత అప్పగించిన ప్రజలకు నిస్వార్థంగా, సేవలందించినప్పుడే గుర్తింపు లభిస్తుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండల పరిషత్ సభ్యుల వీడ్కోలు సభ స్థానిక రైతువేదికలో శుక్రవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ... సుజాతనగర్ మండలాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్తున్నానని, ఇప్పటికే వివిధ గ్రాంటులు, పథకాలతో రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర ప్రజా మౌలిక వసతుల కల్పించామని, ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. పదవీ విరమణ పొందిన స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజాక్షేత్రంలో ఉంటూ తమ సేవలను కొనసాగిస్తూ మండలాభివృద్ధికి పాటుపడాలన్నారు. అనంతరం జెడ్పీటీసీ బిందూ చౌహాన్, ఎంపీపీ భూక్యా పద్మావతి, ఎంపీటీసీలు కస్నబోయిన భద్రం, బత్తుల మానస, కో ఆప్షన్ సభ్యురాలు మీరాభిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, సొసైటీ చైర్మన్ మండె హనుమంతరావు, ఎంపీడీఓ భారతి, ఎంపీఓ శ్రీనివాస్, నాయకులు చింతలపూడి రాజశేఖర్, భూక్యా దస్రు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, తాళ్లూరి ధర్మారావు, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లాభాల్లో వాటా చెల్లించండి..


డైరెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న బీఎంఎస్ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి సంస్థ 2023–24 ఆర్థిక సంవత్సరం సాధించిన నికర లాభాలను వెల్లడించి కార్మికులకు 40శాతం వాటా చెల్లించాలని బీఎంఎస్ నాయకులు కోరారు. ఈ సందర్భంగా బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆధ్వర్యాన శుక్రవారం కొత్తగూడెంలో డైరెక్టర్(పా) ఎన్‌వీకే శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.3వేల కోట్ల లాభం వచ్చే అవకాశమున్నందున కార్మికుల వాటా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ నాయకులు మొగిలిపాక రవి, బండారి శ్రీనివాస్, తాండ్ర మొగిలి, గోగుల రవి పాల్గొన్నారు.

మా కృషితోనే రిటైర్డ్ కార్మికులకు మేలు..

సింగరేణిలో రిటైర్డ్ అయి సీపీఆర్‌ఎంఎస్ కార్డులు ఉన్న కార్మికుల వైద్యానికి పరిమితి లేకుండా నగదు మంజూరు చేయనున్నట్లు సంస్థ ప్రకటించగా, ఇందులో బీఎంఎస్ కృషి ఉందని సంఘం నాయకుడు, సీపీఆర్‌ఎంఎస్(ఎన్‌ఈ) ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు మాధవనాయక్ తెలిపారు. ట్రస్ట్ బోర్డ్ సభ్యుడిగా ఎన్నికయ్యాక తాను పలు సమావేశాల్లో సమస్యను వివరించడమే కాక సంస్థ ఉన్నతాధికారులకు తమ యూనియన్ నాయకుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యాన వినతిపత్రాలు ఇచ్చామని చెప్పారు. దీంతో రూ.8లక్షలుగా ఉన్న పరిమితి ఎత్తివేసి వైద్యానికి అయ్యే మొత్తం ఖర్చు భరించేందుకు సంస్థ నిర్ణయించిందని తెలిపారు.

లేబర్‌కోడ్‌ల రద్దుకు పోరాడుదాం..


నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కార్పొరేట్లకు, బడా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేద్దామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూల సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాను నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నరాటి ప్రసాద్, జలీల్, జి.పద్మ, సారంగపాణి మాట్లాడారు. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డీఏ ప్రభుత్వం కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాల నుంచి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా తయారు చేశారన్నారు. కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చే విధంగా రోజుకు 8గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచినట్లు ఆరోపించారు. కేంద్రం కార్మిక, కర్షక, వ్యతిరేక బడ్జెట్‌ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కంచర్ల జమలయ్య, భాస్కర్, భూక్యా శ్రీనివాస్, ఎస్.రాంచందర్, వీరన్న, రమేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

సూపర్‌బజార్(కొత్తగూడెం): భజన మందిరం 33/11 కేవీ ఉపకేంద్రంలో శనివారం మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు కొత్తగూడెం ఏడీఏ పి.హేమచంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నేతాజీ మార్కెట్, పెద్దబజారు, చిన్నబజారు, కూలీలైన్, గాజులరాజం బస్తీ, బూడిదగడ్డ, సాయినగర్, శ్రీనగర్‌కాలనీ, గణేష్ బస్తీ ప్రాంతాలలో, అదేవిధంగా గంగాబిషన్ బస్తీ, ఫ్యూస్‌బస్తీ, ఎ పవర్‌హౌస్‌బస్తీ, రామవరం, 2 ఇంక్‌లైన్, గరిమెళ్లపాడు, చిట్టి రామవరం ప్రాంతాలలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇల్లెందురూరల్: కొమురారం సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కొమరారం, పోచారం, పోలారం, మర్రిగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చెప్పారు.

ఆశా వర్కర్ మృతి

టేకులపల్లి: దాసుతండాకు చెందిన ఆశా వర్కర్ బానోతు పార్వతి (45) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. మృతురాలికి భర్త కిషన్, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పార్వతి మృతదేహాన్ని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, వైద్య సిబ్బంది వజ్జా పార్వతి, చంద్రకళ, దేవా, గుజ్జా విజయ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ధర్మతండాలో విషజ్వరాలు


నిల్వ నీటిని పరిశీలిస్తున్న వైద్యసిబ్బంది

ఇల్లెందురూరల్: మండలంలలో మస్సివాగు గ్రామ పంచాయతీ ధర్మారం తండాలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. జ్వరాలను అదుపులోకి తెచ్చేందుకు కొమరారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రతీ ఒక్కరిని పరీక్షించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. గ్రామంలో జ్వరపీడితుల సంఖ్య అత్యధికంగా నమోదు కావడంతో వైద్య బృందం గ్రామంలోని ప్రతీ వీధిని సందర్శించింది. ఖాళీ ప్రదేశాల్లో పెద్దమొత్తంలో నీరు నిల్వ ఉండటం, పారిశుద్ధ్యం అధ్వానంగా మారడం, దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడంతో జ్వరాల తీవ్రత పెరిగినట్లు గుర్తించారు. వెంటనే నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయించారు. పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని గ్రామపంచాయతీ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ లోహిత, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెకు సిద్ధం కండి..


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఇఫ్టూ నాయకులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): జీఓ నంబరు 22ను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి కలెక్టరేట్ ఏఓ గన్యాకు వినతిపత్రం అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకూబ్ షావలీ మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ శ్రమదోపిడీ చేస్తోందని విమర్శించారు. చాలీచాలని వేతనాలను ఇస్తూ ఒప్పందాలు, చట్టబద్ధ హక్కుల ఉల్లంఘనతో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అనేక ఇబ్బందులకు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైపవర్ కమిటీ వేతన ఒప్పందం అమలు చేయాలని కోరారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే కాంట్రాక్టు కార్మికులు నిరవధిక సమ్మెకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి పెద్దబోయిన సతీష్, గోపాలరావు, రమేష్, చంద్రశేఖర్, రాజశేఖర్, మల్లెల వెంకటేశ్వర్లు, పాయం వెంకన్న, నిమ్మల రాంబాబు, శాంతయ్య, రాజేందర్, రోజా, మౌలాబీ, కేశమ్మ పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన ర్యాలీ


నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ఇల్లెందు: ఇల్లెందు కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. శుక్రవారం ఇల్లెందు కోర్టు న్యాయవాదులు పట్టణంలోని మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ... జనగామ న్యాయవాద దంపతులకు న్యాయం జరిగే వరకు తెలంగాణ బార్ అసోసియేషన్ పిలుపులో భాగంగా రెండు రోజుల పాటు ఆందోళనలు నిర్వహిస్తామని న్యాయవాదులు పేర్కొన్నారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో న్యాయవాదులు, ఇల్లెందు బార్ అధ్యక్షుడు రవికుమార్, ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ఎస్.మల్లికార్జున్‌రావు, మేకల దుర్గయ్య, దంతాల ఆనంద్, సుడిగాలి వెంకటనర్సయ్య, పి.బాలకృష్ణ, జున్ను ఐలయ్య, తాండూరు మహేశ్వరరావు, కొండ నారాయణ, కలవల సుధాకర్, పొన్నం అనిల్, ఎస్.సత్యనారాయణ, ధనుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన స్వచ్ఛదనం – పచ్చదనం


పాఠశాలలో మొక్క నాటుతున్న శ్రీనివాసరెడ్డి

కొత్తగూడెంఅర్బన్: ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభమైన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమాలు శుక్రవారం ముగిశాయి. ముగింపు రోజున పట్టణంలోని పలు వార్డులలో మొక్కల పంపిణీ, నాటే కార్యక్రమాలు, శానిటేషన్ పనులను నిర్వహించారు. 23వ వార్డులో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులతో పాటు తడి, పొడి చెత్తల వేరు చేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... వార్డుల్లో పిల్లలను, పెద్దలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కుక్కలు, కోతులను తక్షణం ప్రత్యేక సిబ్బందితో పట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు, మెప్మా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కూలీలైన్ ఏరియాలో...

పట్టణ పరిధి కూలీలైన్ ఏరియాలో రోడ్ల వెంబడి ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రుక్మాంగధర్‌బండారి మాట్లాడుతూ... వాతావరణ కాలుష్య నివారణకు విరివిగా మొక్కలను నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్‌సింగ్, సమైక్య అధ్యక్షురాలు మునిగ సుజాత, ఆర్పీ రాజ్యలక్ష్మి, సమైక్య కార్యదర్శి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కులు సాధించుకుందాం..


ఇల్లెందు: ర్యాలీలో పాల్గొన్న ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తదితరులు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కొమురం భీం విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ.. దేశంలోని అడవులు, ప్రకృతి ప్రేమికులు ఆదివాసీలే అన్నారు. గోండు కుటుంబంలో జన్మించిన కొమురం భీమ్ గొరిల్లా పోరాటాలు చేసిన గొప్ప ఉద్యమకారుడని కొనియాడారు. భీం స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్


పాల్వంచరూరల్: కిన్నెరసాని గ్రామంలో ఆదివాసీ దినోత్సవంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని


సూపర్‌బజార్(కొత్తగూడెం): నినాదాలు చేస్తున్న నాయకులు


సింగరేణి(కొత్తగూడెం): సీపీఐ(ఎంఎల్) నాయకుల ఆధ్వర్యంలో...


టేకులపల్లి: బోడు గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు



సుజాతనగర్: నివాళులర్పిస్తున్న నాయకులు, కొత్తగూడెంఅర్బన్: మాట్లాడుతున్న సంజీవ్‌నాయక్


పాల్వంచ: నివాళులర్పిస్తున్న ఆదివాసీ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం నాయకులు


జూలూరుపాడులో నివాళులర్పిస్తున్న ఆదివాసీలు


ఇల్లెందు: నివాళులర్పిస్తున్న నాయకులు


ఇల్లెందురూరల్: 21పిట్ ఏరియాలో ప్రదర్శన నిర్వహిస్తున్న ఆదివాసీలు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పునఃప్రారంభం


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య దంపతులు

ఇల్లెందు/ఇల్లెందు రూరల్: ఇల్లెందులోని క్యాంపు కార్యాలయాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పునఃప్రారంభించారు. ఆయన గెలిచిన నాటి నుంచి కార్యాలయంలో అవసరమైన మరమ్మతులు చేయించగా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అయితే పార్టీ కార్యక్రమాలు మాత్రం జేకే కాలనీలోని సింగరేణి క్వార్టర్ నుంచే కొనసాగుతాయని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, నాయకులు మడుగు సాంబమూర్తి, చీమల నాగరత్నం, మేకల మల్లిబాబయాదవ్, ఫతే అహ్మద్, తాటి భిక్షం, డానియేల్, సైదులు, పులిగళ్ల మాధవరావు, జనగం కోటేశ్వరరావు, ఈసం నర్సింహారావు, మండల రాము, బోళ్ల సూర్యం, గంది సదానందం, గోచికొండ సత్యనారాయణ, శ్రీదేవి, స్వరూప, పత్తి స్వప్న పాల్గొన్నారు. కాగా, అటవీశాఖ ఆధ్వర్యంలో అటవీశాఖ కార్యాలయం నుంచి నేచర్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్యే కనకయ్య, మున్సిపల్ చైర్మన్ డీవీ, ఎఫ్‌డీఓ కర్నావత్ వెంకన్న, డీఎస్పీ చంద్రభాను, ఎఫ్‌ఆర్‌ఓ ప్రసాద్ మొక్కలు నాటారు.

15 తర్వాత ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు...

టేకులపల్లి: ఈనెల 15వ తేదీ తర్వాత నిరుపేదలకు ఇళ్లు, రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు ఆధ్వర్యాన సొసైటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్ అమలు చేయగా మిగతా హామీలు కూడా నెరవేరుస్తామని తెలిపారు. అనంతరం బేతంపూడి సొసైటీ నుంచి రుణమాఫీ జరిగి రుణాలు రెన్యూవల్ చేసుకున్న రైతులకు ఎమ్మెల్యే చెక్కులు అందజేశారు. ఏఓ అన్నపూర్ణ, డీసీసీబీ మేనేజర్ విజయ, ఆడిటర్ మౌకుమారి, డైరెక్టర్లు ఉల్లోజు ఉదయ్‌కుమార్, లక్కినేని శ్యాం, బానోతు ఇస్తారి, భూక్యా బాలాజీ, చీమల లక్ష్మీనారాయణ, సీఈఓ పొన్నోజు ప్రేమాచారి, కందుల వెంకటేశ్వర్లు, హుస్సేన్, హీరా, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.